మాజీ మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన


నూతన వధూవరులతో మాజీ మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం, మే 11: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఆదివారం విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖమ్మం జహీర్‌పురాలో బంగారు మైసమ్మ గుడి వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రఘునాథపాలెం మండలం పంగిడి, మంగ్యా తండా, రాంక్యాతండా, వాంకుడోతు తండాలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. టేకులపల్లి మండలం దాసుతండాలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్‌నాయక్ సోదరుడి కుమార్తెల వివాహానికి హాజరయ్యారు. ఖమ్మంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, వీరూ నాయక్, కూరాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, బీరెడ్డి నాగచంద్రరెడ్డి, బచ్చు విజయ్‌కుమార్, డోన్వాన్ రవి సరస్వతి, చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి, గుత్తా రవి, మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్, సురేష్, షకీనా, గాదె అనిల్, వల్లభనేని రామారావు, వీరేందర్, అశోక్, ఉస్మాన్, ఈశ్వర్, సతీష్, దయాకర్, భాస్కర్, సూర్య వీరు, మదన్, మత్రు, తారాచంద్, శ్రీను, పవన్, శివలాల్, చిన్నా, రవి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల ఆకలి తీర్చిన నేతలు

కోతులకు అరటిపండ్లు అందజేస్తున్న వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు, దిండిగాల

ఇల్లెందు/ ఖమ్మం, మే 11: వేసవికాలంలో సరైన ఆహారం దొరకక ఆకలితో అలమటిస్తున్న మూగజీవులకు(కోతులు) రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూదన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ అరటిపండ్లు అందించారు. ఆదివారం ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ఇంట్లో వివాహ వేడుకకు వెళ్తున్న క్రమంలో ఇల్లెందు నుంచి టేకులపల్లి ఆరోమైలు వద్ద రోడ్డు పక్కన ఉన్న కోతులకు ఎంపీ రవిచంద్ర తన కారులో తీసుకెళ్లిన అరటిపండ్లు, పుచ్చకాయలు, నీళ్లు అందించి వాటి ఆకలి, దాహర్తిని తీర్చారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తల్లాడ, మే 11: మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో పలు కుటుంబాలను ఆదివారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శించారు. గ్రామంలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన మేడి నానిని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిట్టపల్లిలో గ్యాస్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మట్టా దయానంద్‌విజయ్ కుమార్, కాపా సుధాకర్, భాగం నీరజ, నాయకులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర


వధూవరులను ఆశీర్వదిస్తున్న సండ్ర

తల్లాడ, మే 11: మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన ధరావత్ రాము, అనురాధ దంపతుల కుమార్తె నవ్య, నవీన్‌నాయక్ వివాహ వేడుకకు ఆదివారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట దుగ్గిదేవర వెంకట్‌లాల్, వెంకటేశ్వరరావు, నల్లగొండ శేషయ్య, దడిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భూభారతి చట్టంతో సమస్యలు పరిష్కారం

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

బోనకల్లు, మే 11: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలుల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం బోనకల్లు మండలం గోవిందాపురం-ఎల్ , కలకోట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రతాభావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉందని, రికార్డుల్లో లేని వారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, రాచబండి రాంబాబు, బోనకల్లు మండల ఆర్ఐలు నవీన్, మైథిలి పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి ఆంక్షలు పెట్టొద్దు

వేంసూరు, మే 11: ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుపేద యువతకు స్వయం ఉపాధి పథకం ద్వారా చేయూత నిచ్చే పథకాలను బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రాజీవ్ యువవికాసం రుణాలు ప్రతి లబ్ధిదారుడికి అందేలా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు సేవలు అందించిన నాయకులకు గుర్తింపు

బోనకల్లు, మే 11: ప్రజలకు సేవలు అందించిన నాయకులకు గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం మండలంలోని రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీల వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావుతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి నుంచి నేటి వరకు గ్రామాల అభివృద్ధి కోసం తూము ప్రకాశరావు చేసిన సేవలు ఆయన భార్య సుశీల పునికిపుచ్చుకున్నారన్నారు. వాసిరెడ్డి రామనాథం, భాగం హేమంతరావు, దండి సురేష్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చీదిరాల వెంకటేశ్వరరావు, జంబూరి జితేందర్‌రెడ్డి, చింతలచెరువు కోటేశ్వరరావు, వెంగళ ఆనందరావు, పోతినేని సుదర్శన్, బత్తినేని నాగప్రసాద్, ఉమ్మనేని కోట, తాటి నిర్మల పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'ఎప్‌సెట్'లో మెరిశారు..

ఉత్తమ ర్యాంకులతో ప్రైవేట్ కళాశాలల హవా

ఖమ్మం అర్బన్, మే 11: కన్నవారి కలలు నిజం చేయాలంటే చదువొక్కటే మార్గమని భావించారు. పేదరికాన్ని, కష్టాన్ని జయించాలని నిర్ణయించుకున్నారు. జీవితానికో లక్ష్యం నిర్దేశించుకున్నారు. రేయింబవళ్లూ శ్రమించారు. అలసట మరిచారు. పుస్తకాలతో స్నేహం చేశారు. ర్యాంకుల తోటలో విరబూశారు. ఆదివారం విడుదలైన ఎప్‌సెట్-25 ఫలితాల్లో ఖమ్మంలోని ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో సత్తా చాటినట్లు ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రకటించాయి.

శ్రీచైతన్య..

శ్రీచైతన్య విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేసినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. కుషాల్-28, నిషాంత్-61, దుర్గా-222, సాయితేజ-253, శివాని వాగ్దేవి-301, రిషిత-321, జోష్నవ్‌కుమార్-334, సాయివిద్యవర్షిత-423, సాయిప్రణవి-491, హాసిని-575 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 500లోపు 9 ర్యాంకులు, వెయ్యిలోపు 15 మంది ర్యాంకులు, 2వేలలోపు 24 ర్యాంకులు, 5వేలలోపు 57 ర్యాంకులు, 10వేల లోపు 144వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ ర్యాంకులతో రాణించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ డైరెక్టర్ మల్లెంపాటి సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాధుర్, డీన్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాశ్, జీ.గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు తదితరులు అభినందించారు.

న్యూవిజన్..

న్యూవిజన్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

ఎప్‌సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారని న్యూవిజన్ కళాశాల చైర్మన్ చుంచు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో సంహిత-102, ఆకాంక్ష-109, శీతల్-110, ప్రణవ్-168, షణ్ముఖప్రియ-171, అనన్య-210, రోషిక్ మణిదీపక్-311, రోహన్ శ్రీహరి-456, కార్తీక్‌సాయి-492, వైష్ణవి-525, స్రవంత్-534, భవిష్య-583, రోహిత్-586వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 616 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 5వేలలోపు ర్యాంకులను 131 మంది, 10వేల లోపు ర్యాంకులను 184 మంది సాధించినట్లు చెప్పారు. బెస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను న్యూవిజన్ విద్యాసంస్థల డైరెక్టర్ సీహెచ్ గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

హార్వెస్ట్..

హార్వెస్ట్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

ఎప్‌సెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో తమ విద్యార్థులు సత్తా చాటారని ఖమ్మంలోని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. తమ కళాశాల నుంచి 200 మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు హాజరుకాగా వారిలో 95 శాతం మంది అర్హత సాధించినట్లు చెప్పారు. సాయిచరణ్-77, సిద్ధార్థ్-193, రాఘవేంద్ర నవనీత్-265, శ్రీనివాస్ గౌతమ్‌రెడ్డి-336, నాగయశ్వంత్-448, వెంకటసాయివర్షిత్-724వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 5వేలలోపు 20 ర్యాంకులు, 10వేలలోపు 26 ర్యాంకులు, 20వేలలోపు 50 ర్యాంకులు వచ్చినట్లు చెప్పారు. బైపీసీలో రాణి ఉమాఅలేఖ్య-120, నయమంజలి-161, భార్గవి-202, అనిషముస్కాన్-232వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

కృష్ణవేణి..

కృష్ణవేణి విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసినట్లు ఖమ్మం కృష్ణవేణి కళాశాల విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. గీతికాశ్రీ-297, మణిచంద్రసాయి-558, కోమలి-969, సిరిమహాలక్ష్మి-974, మహేశ్‌బాబు-1,899, జ్యోత్స్న-2,317, భార్గవి-2,387, అబ్దుల్‌సమద్-2,548, వైష్ణవి-3,019, యశస్వి-3,182, ఇర్ఫాన్-3,291, సీతారామకృష్ణ-4,828వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. అత్యుత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులను, సాధనకు కృషిచేసిన అధ్యాపకులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జీ.రామచందర్, వంశీ, నిరంజన్ అభినందించారు.

రెజొనెన్స్..

రెజొనెన్స్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

ఎప్‌సెట్‌లో రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్ తెలిపారు. జాహ్నవి-961, బిందు-1,364, బీ.హన్సిక-1,842, జశ్వంత్-2,135, సుమంత్-2,615, నంద-3,016, ప్రేమ్‌సాయి-4,500, డీ.హాన్సిక-5,005, ఈశ్వర్ వెంకట్-5,034, మాధవి-5,855, మణిదీప్-6,632, ప్రసాద్-7,851, భగత్-8,135, ఉషశ్రీ-8,268, స్వాతి-8,328వ ర్యాంకులు సాధించి జిల్లా కీర్తిని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినట్లు వివరించారు. విద్యార్థులను , అధ్యాపకులను డైరెక్టర్లు అభినందించారు. ప్రిన్సిపాళ్లు సతీశ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్స్ మెడికల్ అకాడమీ..

రిషిక శర్మ (49వ ర్యాంకు)

ప్రియాంక (98వ ర్యాంకు)

రఘునాథపాలెం, మే 11: తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మాస్యూటికల్స్ ప్రవేశ పరీక్ష అయిన ఎప్‌సెట్-2025 ఫలితాల్లో తమ అకాడమీ విద్యార్థులు చరిత్రాత్మక విజయాన్ని సాధించారని ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్య బాధ్యులు రాయల సతీశ్‌బాబు, ఈగ భరణికుమార్ ఆదివారం తెలిపారు. తమ అకాడమీకి చెందిన విద్యార్థిని రిషిక శర్మ స్టేట్‌లెవెల్ 49వ ర్యాంకును, మరో విద్యార్థిని బీ.ప్రియాంక స్టేట్ లెవెల్ 98వ ర్యాంకును సాధించినట్లు వివరించారు. అంతేగాక 100లోపు రెండు ర్యాంకులు సాధించిన ఏకైక విద్యాసంస్థగా తమ డాక్టర్స్ అకాడమీ నిలిచిందని అన్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మాస్యూటికల్స్ విభాగంలో మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నట్లు చెప్పారు. ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులను డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్య బాధ్యులు రాయల సతీశ్‌బాబు, ఈగ భరణికుమార్ అభినందించారు.

మధుసూదన్‌రావు సంస్మరణ సభ, స్తూపావిష్కరణ

సంస్మరణ సభలో మాట్లాడుతున్న బీ.వీ.రాఘవులు

కొణిజర్ల, మే 11: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బీ.వీ.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఆదివారం మండలంలోని లాలాపురం సీపీఎం సీనియర్ నాయకుడు సంక్రాంతి మధుసూదన్‌రావు సంస్మరణ సభలో వారు మాట్లాడారు. ముందుగా స్థూపావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మధుసూదన్‌రావు పేదలు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని, కమ్యునిస్టు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్, నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, మందడపు సాయిబాబు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, మల్లెంపాటి వీరభద్రం, సామ్రాజ్యం, కొప్పుల కృష్ణయ్య, తాళ్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేవీఆర్ జడ్పీ హైస్కూల్ గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

ఆర్జేసీ డిగ్రీ పూర్వ విద్యార్థులు

ఖమ్మం రూరల్ : నాలుగు దశాబ్దాల తరువాత సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఖమ్మం అర్బన్, మే 11 : ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాలలో ఎన్టీఆర్ కృష్ణ జిల్లా పెనుగంచిపోలులోని కేవీఆర్ జడ్పీ హైస్కూల్‌లో 1970-74లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆత్మీయంగా పలకరించుకుని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 50ఏళ్ళకు కలిసిన పూర్వ విద్యార్థులంతా ఆనాటి సంఘటనలను ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుంటూ తరగతి గది వాతావరణాన్ని మరిపించారు. మదర్స్ డే సందర్భంగా సీహెచ్ జీకే ప్రసాద్ మాతృమూర్తి హైమావతిని సన్మానించి తల్లిదండ్రులపై ఈ రోజుకి వాళ్ళకి ఉన్న మమకారాన్ని ప్రేమను గౌరవాన్ని చాటారు.

ఆర్జేసీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

ఖమ్మం నగరంలోని ఆర్జేసీ డిగ్రీ కళాశాలలో 2000-03 బీఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు పలుకరించుకుంటూ సందడి చేశారు. ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణను ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్‌రావు, ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు, సాగర్ పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

ఖమ్మం రూరల్, మే 11: ఐదు కాదు.. పది కాదు.. నలభై ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు.. ఆదివారం 'అపూర్వ సమ్మేళనం'లో కలుసుకున్నారు. మండలంలోని యం.వెంకటయపాలెం పాఠశాల పదో తరగతి 1985 బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనం మండలంలోని మారెమ్మ తల్లి(రెడ్డిపల్లి) గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. నాటి మధురానుభూతులను నెమరువేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలో సైకిల్ రైడింగ్ ప్రారంభించిన సీపీ సునీల్‌దత్, డీఎఫ్‌వో

వేసవిలో పక్షులకు నీరందించాలి

సైకిల్ రైడింగ్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

ఖమ్మం, మే 11: వేసవికాలంలో పక్షులకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఆదివారం వీల్స్ ఫర్ వింగ్స్ పేరుతో సైకిల్ రైడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏ బౌల్ ఆఫ్ వాటర్-సేవ్ వింగ్స్ అనే నినాదంతో ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్‌బండ్ నుంచి ఉదయం 7గంటలకు సైకిల్ రైడింగ్ ప్రారంభమైంది. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు 10 కిలోమీటర్లు సాగిన ఈ రైడింగ్‌ను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ్ ఫారెస్ట్-సేవ్ నేషన్, సేవ్ వాటర్-సేవ్ ప్లాంట్ వంటి పర్యావరణ సంబంధిత సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిని జాగ్రత్తగా ఉపయోగించాలని భావితరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సైకిల్‌రైడర్స్ స్వయంగా మట్టి గిన్నెలు కొనుగోలు చేసి, వాటిని పక్షులకు నీరు అందించేందుకు అటవీశాఖ సిబ్బందికి అందజేశారు. సైకిల్‌రైడింగ్‌లో పాల్గొన్న ప్రతి రైడర్‌కు ప్రశంసాపత్రాలు(సర్టిఫికెట్లు) అందజేశారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం వన విజ్ఞాన సమ్మర్ క్యాంప్ మే 6 నుంచి 11 వరకు ఉంటుందని, ఈ క్యాంపులో ట్రెక్కింగ్, మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహన, సైక్లింగ్, యోగా వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి విక్రమ్‌సింగ్ తెలిపారు. క్యాంప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లను అందజేశారు. ఎఫ్‌డీవో మంజుల, ఖమ్మం ఫారెస్ట్ రేంజర్ నాగేశ్వరరావు, ఖమ్మం రేంజ్ అధికారులు, డివిజన్ సిబ్బంది, డాక్టర్లు, ఎమ్మార్వోలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, పర్యావరణ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులకు గాయాలు

సత్తుపల్లిటౌన్, మే 11: ఇంటి బయట కుర్చున్న ఇద్దరు వృద్ధులను ఓ కారు ఢీకొన్న ఘటన మండలంలోని బుగ్గపాడులో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వీరమ్మ (65), చెన్నప్ప(70) అనే ఇద్దరు వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వీరిని హుటాహుటిన ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. భద్రాచలం నుంచి కారు నూతన దంపతులతో లింగగూడెం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో ఒక్కసారిగా కారు రోడ్డుపక్కకు దూసుకెళ్లి ఇంటి ముందు కుర్చొన్న వారిని ఢీకొట్టింది.

మహిళ ఆత్మహత్య

మధిర, మే 11: ఉరి వేసుకొని ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని మాటూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మానుకొండ తిరుపతమ్మ (30) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక ఎస్సై లక్ష్మీభార్గవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాలిసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మధిర, మే 11: మధిరలో పాలిసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని పాలిసెట్ ఎంట్రన్స్ కోఆర్డినేటర్ కే.సాంబయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో 200, సీపీఎస్ పాఠశాలలో 200, పాలిటెక్నిక్ కళాశాలలో 260 మంది పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

మంత్రి పొంగులేటి పర్యటన

కూసుమంచి (నేలకొండపల్లి), మే 11: రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నేలకొండపల్లి మండలంలో పర్యటించారు. శంకరగిరి తండాలో సీతారామచంద్ర స్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్ట వేడుకలో పాల్గొన్నారు.

కందాళ ఆర్థిక సాయం

కూసుమంచి, మే 11: మండలంలోని నర్సింహులగూడెంలో పూజారి సత్యనారాయణ గత నెల 30న మృతి చెందారు. ఆయన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం రూ.10వేలు అందించారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం

ఖమ్మం రూరల్, మే 11: మండలంలోని మంగళగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, కవి-రచయిత పంజాల ఐలయ్యకు ప్రతిభా పురస్కారాన్ని ఏపీలోని ఏలూరుకు చెందిన కళావేదిక సాహితి ప్రదానం చేసింది. ఈ నెల 10, 11 తేదీల్లో ఏలూరులో కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు, సాహిత్య సాంస్కృతిక మహాసభలు జరిగాయి. సాహితీ సదస్సులో 'గతి తప్పిన గమ్యం' శీర్షికన కవితను ఐలయ్య వినిపించారు.

వీఆర్ఏ మృతి

ఖమ్మం రూరల్, మే 11: మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్(వీఆర్ఏ) ఎస్‌కే యాకూబ్(70) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సందర్శించి నివాళి అర్పించారు. రూ.10వేలు అందించారు.

ఎస్సై రామారావుకు పలువురి శుభాకాంక్షలు

వైరాటౌన్, మే11: వైరా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పుప్పాల రామారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైరా కాల్వ సుజాత, గ్రంధి ప్రవీణ్‌కుమార్, మిట్టపల్లి రాఘవరదావు, జివివి.రవికుమార్, తాడికొండ రాము, జనార్దన్,శ్రీనివాసరావు, రాజా ఉన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

రఘునాథపాలెం, మే 11 : త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరం మామిళ్లగూడెంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల వివరం తీసుకోవడం ద్వారా మద్యాత్మ ఆరాధనతో ధర్మస్థ